RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 14 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈఢ సుజాత | సంపుటి : 12 | సంచిక : 372 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# ఫలితాలు కనిపించాలి!

‘బ్రిక్స్ పగ్గాలు చేపట్టాక.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే’

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

ఢిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన

బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని







### రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ

గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణీకంగా చూపడమేనని వ్యాఖ్య





## రేవంతన్న మాస్ లీడర్

- మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- వరంగల్‌లో కార్యకర్తల భేటీలో కొండా సురేఖ దంపతులు కీలక వ్యాఖ్యలు
- కొండా సురేఖను సారీ చెప్పమన్నారని, కానీ అందుకు ఆమె అంగీకరించలేదు
- కాంగ్రెస్‌లోనే ఉంటామని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యం

**పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు**

**వినాయక చవితి శుభాకాంక్షలు**



వినాయక చవితి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు





## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

ప్రజలకు జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్

భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన - మిగతా3లో

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

- రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది
- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు
- భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు



హైదరాబాద్

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం - మిగతా3లో



## బ్యాగు బ్రాండెడే బియ్యమే రేషన్?

- పక్కదారి పడుతున్న సన్నబియ్యం
- రూ.2 లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనం
- పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు
- ఈ నేపథ్యంలోనే బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠా
- పాలిష్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్

పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని సేకరించి వాటిని మిల్లుల్లో పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కొందరు ఇదే బియ్యాన్ని సీఎంఆర్‌కు తిరిగి అంటగడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆగస్టు నెలలో రేషన్ - మిగతా3లో

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ–జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



మహాన్ న్యూస్

## ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్య గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న బీసీ ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్య గారికి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆర్ కృష్ణయ్య బీసీ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశాడు ఆయన 2014లో ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందాడు ఆయన ప్రస్తుతం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నాడు రాజ్యసభ సభ్యుడు పదవీకాలం 22 జూన్ 20 20 నుండి 21 జూన్ 2028 వరకు వ్యక్తిగత వివరాలు జననము 13 సెప్టెంబర్ 1954 రోజున వికారాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం రాజకీయ పార్టీ ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ ఇతర రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి శబరీ దేవి సంతానం రిషి అరుణ్ శ్వేత దేవి జననము ఆర్ కృష్ణయ్య ర్యాగా కృష్ణయ్య 13 సెప్టెంబర్ 1950 4 రోజున రాళ్లగుడుపల్లి గ్రామం మూమిన్పేట్ మండలం వికారాబాద్ జిల్లాలో జన్మించినాడు ఆయన తండ్రి పేరు అడిగొప్ప గౌడ్ తల్లి రాములమ్మ ఆయన విద్యార్హత ఎంఏ ఎల్ ఎల్ ఎం పీల్ రాజకీయ ప్రస్థానం ఆర్ కృష్ణ 2014లో తెలుగుదేశం పార్టీలో చేరి ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి ముద్దగూని రామ్మోహన్ గౌడ్ పై, 12,525, ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారి చట్టసభల్లోకి అడుగు పెట్టాడు 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో టిడిపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి మిర్యాలగూడ నుండి పోటీ చేసి ఓటమిపాలయ్యాడు ఆర్ కృష్ణయ్యను రాజ్యసభ అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి మే 17న ప్రకటించింది 2022లో వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆర్క్నెస్ట్రా పదవీకాలం మరో నాలుగు ఏళ్ల పాటు ఉండగానే 2024 శాసనసభ ఎన్నికలలో రాష్ట్రంలో వైఎస్ఆర్పి అధికారం కోల్పోయాక వైసిపి పార్టీకి రాజ్యసభ సభ్యత్వానికి సెప్టెంబర్ 24న రాజీనామా చేశారు ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా 2024 డిసెంబర్ 9న బిజెపి రాజ్యసభకు నామినేట్ చేసింది ఈరోజు ఆర్ కృష్ణయ్య గారి జన్మదిన సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ బీసీ ఉద్యమ ఉద్యమ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలు చేసి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ గురించి మరియు హాస్టల్ విద్యార్థులకు తగు సౌకర్యాల గురించి వివిధ ఉద్యమాలు చేసి విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి అందరికీ అందుబాటులో ఉంటూ నేనున్నానని భరోసానిస్తూ అందరి అభిమాన నాయకుడు ఆర్ కృష్ణయ్య గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించింది,



రైతుల భూ సమస్యలను పరిష్కరించాలి, భవిష్యత్ తరాలకు చరిత్ర తెలిసేలా పాఠ్యాంశంగా చేర్చాలి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం ర్యాలీగా ఐబి చౌరస్తా ఫ్లైఓవర్ కింద 78వ తెలంగాణ రైతాంగ పోరాటం నిజం పాలన, జమీందారు జాగిర్దారులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన మహత్తర ప్రజా పోరాటమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు, వేలాది మంది రైతులు, కూలీలు, పేద పేద ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి భూస్వామ్య దోపిడీకి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు, ఈ పోరాటం తెలంగాణ ప్రజలకు స్వచ్ఛ వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు, రైతులు నేటికీ ఎదుర్కొంటున్న భూ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, భూమి లేని పేదలకు భూమి, సాగు భూములకు హక్కులు, పెండింగ్లో ఉన్న పట్టాలు, భూ వివాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు, ఈ మహత్తర పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి విద్యార్థులకు బోధించాలని కలవేన శంకర్ డిమాండ్ చేశారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధన కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని ఆయన లుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్, కొండు బానే ష్, సిపిఐ తాండూర్, మండల కార్యదర్శి, భయ్యా మొగిలి సిపిఐ జిల్లా సమితి సభ్యులు, సాలీగామ సంతోష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు, బొంతల లక్ష్మీనారాయణ సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి, వనం సత్యనారాయణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు, వాసాల నాగరాజు సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజర్ సెక్రెటరీ, పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి, సూరం సాయి రాణి , ఏఐవైఎఫ్ తాండూర్ మండల అధ్యక్షులు, కొండు సాయికుమార్, ఏఐవైఎఫ్ తాండూర్ మండల కార్యదర్శి, దాసరి లక్ష్మి సిపిఐ తంగళ్ళపల్లి శాఖ కార్యదర్శి, ఇందారపు రాజేష్ సిపిఐ తాండూర్ శాఖ కార్యదర్శి, కురిసింగ తిరుపతి సిపిఐ మాదారం 3 ఇంక్లైన్ శాఖ కార్యదర్శి, ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి శాఖ కార్యదర్శి, మీసాల సన్యాసి సిపిఐ కిష్టంపేట శాఖ కార్యదర్శి, కమ్మరి చంద్రయ్య, ఉడుత తార, మమత, ఏర్నాగి లక్ష్మి, ఈర్ల మల్లక్క, దుర్గం రాజమ్మ, సైదం సుమలత, ఓలం భాగ్యలక్ష్మి, తాండూర్ మల్లేశం, లక్ష్మి, ఈశ్వరమ్మ, సుంకరి రాజేశ్వరి, రాదండి నాగలక్ష్మి, గజ్జల మొండెక్క, మోతుకూరి మంజుల, లక్ష్మి, కోడిమల లావణ్య, సుప్రజ, పంబాల సరిత, బలగం లావణ్య, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

-- డాక్టర్ హేమరాజ్ సింగ్



**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబరు 13:** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ సూచించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దుబ్బాక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. మట్టి గణపతులను పూజించడం ద్వారా కాలుష్యాన్ని నివారించడంతో పాటు ప్రకృతిని ాపాడుకోవచ్చన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల మట్టి వినాయకులకే ప్రాధాన్యమివ్వాలని కోరారు. భారీ వినాయక విగ్రహాలను తరలించే సమయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రహదారులపై ఉన్న గుంతలను గమనిస్తూ జాగ్రత్తగా విగ్రహాలను తరలించాలని, విద్యుత్ వైర్లు తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని డాక్టర్ హేమరాజ్ సింగ్ కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాల ఆరోగ్యం, ప్రకృతి పరిరక్షణ కోసం పర్యావరణహిత పద్ధతులను ప్రజలు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీఆర్ఎస్వీ నాయకులు చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసద్, అద్నాన్, సబీల్ తదితరులు పాల్గొన్నారు.

## -దుబ్బాకలో గాడిపల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు -

విద్య వైద్యానికి తమ ఫౌండేషన్ అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తుంది - గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి




**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబర్ 13:** దుబ్బాక మున్సిపల్ పట్టణ కేంద్రంలో గాడిపల్లి పౌండేషన్ వ్యవస్థాపకులు రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్ తానా సౌజన్యంతో మొబైల్ క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్, మరియు ఇతర టెస్టులు దుబ్బాక ప్రజలకు ఉచితంగా టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా గాడిపల్లి పౌండేషన్ వ్యవస్థాపకులు రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా విద్య వైద్యానికి తమ ఫౌండేషన్ అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రజా సౌలభ్యం కోసం తాము చేపట్టబోయే కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గ ప్రజల కష్టాల్లో ఏ సమయంలో అయిన నేను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు, గాడిపల్లి పౌండేషన్ సభ్యులు రాజు, ఫారుక్ జానీ,రవి తేజ అమ్మన జీవన్ రెడ్డి,నక్క వెంకన్న,అందే రాజిరెడ్డి, పద్మయ్య,బీజ్జా గిరి,సందీప్ రెడ్డి,రాహుల్,నరేష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,సురేందర్ రెడ్డి,వినయ్, కరుణాకర్,అజయ్,ప్రవీణ్ కుమార్,సాగర్,అస పెద్ద ముత్యం,తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబరు 13:** బాల్యమిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు ఎస్ఎస్సీ 1993--94 బ్యాచ్ బాల్యమిత్రులు. ఇటీవల మృతి చెందిన తమ మిత్రుడు తడక లచ్చయ్య కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. లచ్చయ్య ఈ నెల 8న మృతి చెందడంతో బాల్యమిత్రులు తీవ్ర విషాదానికి గురయ్యారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన మిత్రుడి మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. ఆయనతో కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ విషాద సమయంలో లచ్చయ్య కుటుంబానికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో బాల్యమిత్రుల బృందం తరఫున రూ.35 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఆపద సమయంలో స్పందించి సహకరించిన ప్రతి బాల్యమిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. స్నేహం అంటే మాటల్లోనే కాకుండా ఆపదలో ఒకరికొకరు అండగా నిలవడమేనని పేర్కొన్నారు. లచ్చయ్య తమ మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ హృదయాల్లో నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘన నివాళులర్పించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల రాజ క్లబ్ లో పార్టీ నాయకులు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మార్తా శ్రీనివాసరావు గారి సోదరుని కుమార్తె, కుమారుల నూతన వస్త్రా బహుకరణ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు,పార్టీ నాయకులతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి మట్టి వినాయక విగ్రహం అందజేత





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13** సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను బీఆర్ఎస్వీ నాయకుడు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాల ఆరోగ్యం, ప్రకృతి పరిరక్షణ కోసం పర్యావరణహిత పద్ధతులను ప్రజలు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీఆర్ఎస్వీ నాయకులు చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసద్, అద్నాన్, సబీల్ తదితరులు పాల్గొన్నారు.


## ఈరోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు



ఈరోజు సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్లో జరిగిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు వీరితో పాటు బీసీ పొలిటికల్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ గారు వీరిద్దరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ గారు మరియు వీరితో పాటు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి గారు పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ నాయకుడు బీసీల హక్కుల కోసం బీసీల వాటాల కోసం బీసీలకు చెందాల్సిన మంత్రి పదవుల కోసం బీసీలకు చెందాల్సిన ఎమ్మెల్సీ పదవులను ఇప్పటికైనా మా బీసీ సమాజానికి మా బీసీ వర్గానికి మరియు అట్టడుగు వర్గాల బీసీ సమాజానికి ఎమ్మెల్సీ పదవులు మరియు బీసీ సమాజానికి ఒక మంత్రి పదవి ఇవ్వాలని అక్కడికి వచ్చిన ప్రతి వ్యక్తి ప్రతి బీసీ నాయకుడు ప్రతి బీసీ బిడ్డ ముక్తకంఠంతో కోరడం జరిగింది మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ గారు వారి యొక్క ప్రసంగంలో ప్రత్యేకంగా బీసీలకు సమాన హక్కులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 56% బీసీలు ఉన్నారు కాబట్టి మా వాటాలు మాకు కావాలి మా మంత్రి పదవులు మాకు కావాలి మా ఎమ్మెల్యే సీట్లు మాకు కావాలి మరి మా ఎమ్మెల్సీ సీట్లు మాకు కావాలి మరి నామినేటెడ్ పదవులు బీసీ సమాజానికి ఇవ్వాలని వారి యొక్క ప్రసంగంలో ముక్తకంఠంతో కోరడం జరిగింది మరియు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గారు వారు కూడా వారి యొక్క ప్రసంగంలో బీసీల కోసం బీసీ సమాజాని కోసం బీసీల వాటాల కోసం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో 56% బీసీ జనాభా ఉన్నందున మా వాటాలు మాకు కావాలి మా సీట్లు మాకు కావాలి మా మంత్రి పదవులు మాకు కావాలి అని ముక్తకంఠంతో మధుసూదనా చారి గారు కోరడం జరిగింది మరి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నిర్వాహకులు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారికి మరియు బిసి పొలిటికల్ చైర్పర్సన్ బాలగోని బాలరాజు గౌడ్ గారికి ఆ ఈ లి ఎంకన్న గౌడ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ బి.సి.ఐ.ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు పాల్గొన్నటువంటి ముఖ్యులు అధ్యక్ష వహించిన మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు ఒక కార్యక్రమంలో గుజ్జ సత్యం బిసి పొలిటికల్ చైర్పర్సన్ బాలగోని బాలరాజు గౌడ్ మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ గారు మరియు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన్ చారి గారు తాడూరు శ్రీనివాస్ వట్టి జానయ్య పరికిపండ్ల అశోక్ మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ కర్నాటి మనోహర్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనడం జరిగింది మరియు ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినటువంటి నిర్వాహకులు చిరంజీవి గారికి మరియు బాలగోని బాలరాజ్ గౌడ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌర అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అందరికీ సుపరిచితులు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## జతీంద్రనాథ్ దాస్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

జతీంద్రనాథ్ దాస్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జాతీయ స్వాతంత్ర ఉద్యమకారుడు జతిందాజ్ గా సుపరిచితుడైన జతేంద్రనాథ్ బెంగాల్లో 27 అక్టోబర్ 1904లో జన్మించినాడు మరణము 13 సెప్టెంబర్ 1929 ఒక స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు ఇతడు లాహోర్ జైలులో 64 రోజుల కఠోర నిరాహార దీక్ష తర్వాత మరణించినాడు జతింద్రనాథ్ 27 అక్టోబర్ 1904 కలకత్తా బ్రిటిష్ ఇండియాలో జన్మించినాడు మరణము 13 సెప్టెంబర్ 1929 వయసు అతి చిన్న వయసు 24 సంవత్సరములు




మరణ స్థలం లాహోర్ బ్రిటిష్ ఇండియా మరణ కారణము ఆమరణ నిరాహార దీక్ష ఇతర పేర్లు జతిన్ జతిందాస్ వృత్తి స్వాతంత్ర సమరయోధుడు ప్రసిద్ధి కారాగారంలో 62 రోజుల కట్టిన నిరాహార దీక్ష హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ సభ్యులు ఆరంభ జీవితం జతేంద్రనాథ్ దాస్ కలకత్తాలో 1904లో జన్మించినాడు అతడు చిన్న వయసులోనే బెంగాల్లోని అనుశీలన సమితి అనే విప్లవ సంస్థలు చేరాడు మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకల ఉద్యమంలో కూడా పాల్గొన్నాడు ఇతడు కలకత్తాలోని విద్యాసాగర్ కాలేజీలో బిఎ చదివే సమయంలో 1925 నవంబర్లో ఇతడి రాజకీయ కార్యకలాపాల కారణంగా అరెస్టు అయి జైలులో ఉన్నాడు అక్కడ రాజకీయ ఖైదీల పట్ల చూపుతున్న దురుసు ప్రవర్తనకు నిరసనగా నిరాహార దీక్ష చేపట్టాడు 20 రోజుల నిరాహార దీక్ష తరువాత జైలు సూపర్ ఇండియన్ క్షమాపణ కోరడంతో ఇతడు దీక్ష విరమించాడు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి విప్లవకారులు బాంబుల తయారీకి ఇతడిని సంప్రదించేవారు రవీంద్రనాథ్ సన్యాల్ వద్ద ఇతడు బాంబులను తయారు చేయడం నేర్చుకున్నాడు భగత్ సింగ్ మరికొందరి విప్లవ వీరులకు ఇతడు బాంబులను తయారు చేశాడు ఇతని విప్లవ కార్యకలాపాల కారణంగా ఇతడిని 1929 జూన్ 14న అరెస్టు చేసి లాహోర్ జైల్లో పెట్టారు నిరాహార దీక్ష లాహోర్ జైలులో భారతీయ ఖైదీల పరిస్థితి చాలా దుర్భరంగా ఉండేది వారు అనేక రోజులపాటు కుతకని మార్చిన దుస్తులను ధరించవలసి వచ్చేది వంటశాలలో బొద్దింకలు ఎలుకలు తిరుగుతూ ఆహార పదార్థాలను తినడానికి హానికరంగా మార్చేవి భారతీయ ఖైదీలకు వార్త పత్రికలను రాసుకోవడానికి కాగితాలు ఇచ్చేవారు కాదు కానీ అదే జైల్లో బ్రిటిష్ ఖైదీల పరిస్థితి దీనికి భిన్నంగా ఉండేది జతేంద్రనాథ్ ఈ పరిస్థితులను గమనించి యూరోపియన్ ఖైదీలకు సమానంగా భారతీయ ఖైదీలకు సదుపాయాలు కల్పించాలని కోరుతూ మరికొందరు విప్లవకారులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టాడు ఇతని దీక్ష 1929 జూలై 13న ప్రారంభమై 63 రోజుల పాటు కొనసాగింది జైలు అధికారులు బలవ ంతంగా ఇతని దీక్షను ఇతరులు దీక్షను పగ్నం చేయడానికి ప్రయత్నించారు చివరకు జైలు కమిటీ ఇతడికి భే షరతుగా విడుదల చేయాలని సిఫారసు చేసింది కానీ ప్రభుత్వం దానిని తోసిపుచ్చుతూ బెయిల్ మీద విడుద కావచ్చని సూచించింది ఇతను 1929 సెప్టెంబర్ 13వ తేదీన తుదిశ్వాస విడిచాడు విప్లవ వనిత దుర్గాదేవి నేతృత్వంలో ఇతని అంతిమయాత్ర లాహోర్ నుండి కలకత్తా వరకు రైలులో కొనసాగింది వీలాది మంది ఇతనికి శ్రద్ధాంజలి ఘటించడానికి రైల్వే స్టేషన్ కు తరలివచ్చారు హౌరా రైల్వే స్టేషన్లో శవపేటికను సుభాష్ చంద్రబోస్ స్వీకరించి శవయాత్రకు నేతృత్వం వహించాడు కలకత్తాలో రెండు మైళ్ళ పొడుగునా ప్రజలు బారులు తీరి ఇతడికి తొలి వీడ్కోలు చెప్పారు జతిందాస్ నిరాహార దీక్ష అక్రమ నిర్బంధం ప్రతిఘటనలో ఒక కీలక ఘట్టంగా నిలిచింది దేశంలోని దాదాపు అందరూ నాయకులు ఇతడి ఫలితానానికి శ్రద్ధాంజలి ఘటించారు సుభాష్ చంద్రబోస్ ఇతడిని భారతదేశపు యువ దదిచిగా అభిమానించాడు 2002లో విడుదలైన ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్ సినిమాలో జతిందాస్ పాత్రను అమితా భట్టాచార్య పోషించినాడు 2009లో ఇతనిపై ఒక 35 నిమిషాల డాక్యుమెంటరీ సినిమా అమరవీరుడు జచిందా అనే పేరుతో ఆంగ్ల భాషలు విడుదల చేశారు ఈరోజు జతేంద్రనాథ్ దాస్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి


## కరెంట్ బిల్లులు తగ్గించుకోవాలంటే సోలార్ విద్యుత్ వాడటమే ఉత్తమం



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13** సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి సంగారెడ్డిలో భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భం గా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలో భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ కంపెనీ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభమైంది. జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్ వినియోగం ఎంతో అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ వ్యవస్థల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ అవసరాల కోసం సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి సబ్సిడీ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ ద్వారా గృహ అవసరాలకు అనుగుణంగా ఒక కిలోవాట్ నుంచి పది కిలోవాట్ల వరకు వివిధ సామర్థ్యాలతో సోలార్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ప్రసాద్, కళ్యాణ్ తెలిపారు. సబ్సిడీకి అర్హత ఉన్న వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో బ్రాంచ్ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు సోలార్ విద్యుత్ వ్యవస్థలపై అవగాహన, సలహాలు మరియు సేవలు అందుబాటులోకి వస్తాయని వారు తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్,కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్కార్ పెర్నాండిస్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గీయ ఆస్కార్ పెర్నాండిస్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆస్కార్ పెర్నాడు భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు ఆయన 2004 నుండి 2009 వరకు కేంద్ర మంత్రిగా పని చేసినాడు ది యంగ్ ఇండియన్ డైరెక్టర్ పదవీకాలం 22 జనవరి 2011 నుండి 13 సెప్టెంబర్ 2021 వరకు డి సోసియేటెడ్ జర్నల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పదవి కాలం 17 జూన్ 2010 నుండి 13 సెప్టెంబర్ 2021 వరకు




రాజ్యసభ సభ్యుడు పదవీకాలం, 1 జూలై 1998 నుండి 13 సెప్టెంబర్ 2021 వరకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పదవీకాలం 17 జూన్ 2013 నుండి 26 మే 2014 వరకు వ్యక్తిగత వివరాలు జననము 27 మార్చి 1941 ఉడిపి మద్రాస్ ప్రెసిడెంట్ ఇండియా ఎప్పుడు కర్ణాటక రాష్ట్రం భారతదేశం మరణము 13 సెప్టెంబర్ 2021 వయసు 80 సంవత్సరములు మరణ స్థలము బెంగుళూరు కర్ణాటక భారతదేశం జాతీయత భారతదేశ రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి బ్లూ సంపూర్ణుడి సంతానం ఇద్దరు నివాసము డోరిస్ రెస్ట్ హెవెన్ అంబాల్ పడి ఉడిపి జననం విద్యాభ్యాసం ఆస్కార్ ఫెర్నాండిస్ కర్ణాటక రాష్ట్రం ఉడిపిలో 1947 మార్చి 27న జన్మించినాడు ఆయన తండ్రి రోక్సర్ నాందేడ్ ఉపాధ్యాయుడు తల్లి లియోనిస్సా పెర్నాండిస్ భారత దేశంలో మొదటి మహిళా మెజిస్ట్రేట్ ఆస్కార్ పెర్నాండి ఎంజీఎం కాలేజీలో విద్యాభ్యాసం పూర్తి చేశాడు ఆయన మొదట ఎల్ఐసి ఏజెంట్గా పనిచేసి నా తర్వాత మణిపాల్ లో చిన్న వ్యాపారాన్ని ప్రారంభించాడు ఆయన అదే సమయంలో వ్యవసాయం చేసి అత్యుత్తమ రైతుగా అవార్డు అందుకున్నాడు రాజకీయ జీవితము ఆస్కార్పిన డేస్ 1975 నుండి 1976లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ఉడిపి మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నిక య్యాడు ఆయన 1980లో కర్ణాటకలోని ఉడిపి నియోజకవర్గం నుండి తొలిసారి లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఉడిపి నియోజకవర్గం నుండి వరుసగా 1984 , 1989 , 1991, 1996 లలో లోక్సభకు ఎన్నికయ్యాడు ఆయన 1984 నుండి 1985లో ప్రధానమంత్రి రాజీవ్ గాంధీకి పార్లమెంట్ సెక్రటేరియట్ గా పనిచేసిన 1998లో 2004లో పెరునాటి రాజ్యసభకు ఎన్నికయ్యారు ఆయన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పనిచేసిన యూపీఏ హాయంలో 2004 నుండి 2009 వరకు కేంద్ర రోడ్డు ప్రమాణ శాఖ మంత్రిగా పనిచేసినడు మరణము ఆస్కార్ ఫెర్నాండి 13 సెప్టెంబర్ 2021 రోజున అనారోగ్యంతో బాధపడుతూ మంగళూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చిక్కిచ పొందుతూ మరణించినాడు ఈరోజు ఫెర్నాండిస్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్సి కోడ్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ చంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## అక్రమ రేషన్ బియ్యం పే దాడులు

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం కీసర గ్రామశీ మామిడి తోటల్లో అక్రమంగా దాచిన రేషన్ బియ్యం నిల్వ లపై రెవెన్యూ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు 28 క్వింటాళ్ల అక్రమ నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు షేక్ ఖాజా రెహముద్దీన్ అనే వ్యక్తి ఈ రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లుగా రెవెన్యూ అధికారుల విచారణలో బయటపడింది రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కీసర గ్రామంలోరేషన్ షాప్ కు అప్పగిం చారు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశారు



## వినాయక ఉత్సవాలకు తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం..


సాయికృపా, సాయి భగవాన్ కాలనీల్లో నూతన వినాయక షెడ్ల ప్రారంభం..
భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపు



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: మహాన్ న్యూస్ ప్రతినిధి** పటాన్‌చెరు నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు భక్తిశ్రద్ధలతో శ్రీకారం చుట్టారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయికృపా కాలనీ, సాయి భగవాన్ కాలనీలలో నూతనంగా నిర్మించిన వినాయక షెడ్లను ఆదివారం ఉదయం పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ప్రారంభించారు. తుమ్మల పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన వినాయక షెడ్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, బోయిని బాలమణి బాలరాజు, కొల్లూరి మల్లేష్, నవనీత జగదీష్, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.సామర్థ్యాలతో సోలార్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ప్రసాద్, కళ్యాణ్ తెలిపారు. సబ్సిడీకి అర్హత ఉన్న వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో బ్రాంచ్ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు సోలార్ విద్యుత్ వ్యవస్థలపై అవగాహన, సలహాలు మరియు సేవలు అందుబాటులోకి వస్తాయని వారు తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్,కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా పద్మశాలి ముద్దుబిడ్డ రవ్వ శ్రీహరి గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు మా పద్మశాలి ముద్దుబిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ రవ్వ శ్రీహరి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం రవ్వ శ్రీహరి జననము 12 సెప్టెంబర్ 1943 రోజున మరణము 21 ఏప్రిల్ 20 23 రోజున ఆధునిక తెలుగు నిఘంటు కర్త సంస్కృత విద్యాభ్యాసం తెలుగులో ఉన్నత విద్యా పరిశోధన విశ్వవిద్యాలయాల్లో బోధనా పరిపాలనలో రాణించాడు ఇతని మహా ఉపాధ్యాయ అనే బిరుదు ఉంది రవ్వ శ్రీహరి 12 సెప్టెంబర్ 1943 వెల్వర్తి




వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం మరణము 21 ఏప్రిల్ 20 23 వయస్సు 79 సంవత్సరములు మరణ స్థలము మలక్పేట్ హైదరాబాద్ మరణా కారణము గుండెపోటు చదువు ఎంఏపిహెచ్డి వృత్తి మాజీ ఉపకులపతి ఆర్గనైజేషన్ ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పం ప్రసిద్ధి నిఘంటు కర్త వ్యాకరణ వేత్త బిరుదు మహా మహోపాధ్యాయ జీవిత భాగస్వామి అనంతలక్ష్మి సంస్కారాలు సిపి బ్రౌన్ పురస్కారం 2019 సంవత్సరానికి రాష్ట్రపతి గౌరవ సర్టిఫికెట్ మహర్షి అకాడమీ పురస్కారం జననము కుటుంబము తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తికి చెందిన ఒక సామాన్య చేనేత కుటుంబం నుంచి వచ్చినవాడు శ్రీహరి నల్లగొండలో 12 సెప్టెంబర్ 1943 రోజున జన్మించిన ఇతడు చిన్నతనంలోనే తల్లిని కోల్పోయాడు ఒక చిన్న చెల్లెలు ఒక చిన్న తమ్ముడు గల ఇతడే ఆ ఇంటికి పెద్దదిక్కు విద్యాభ్యాసం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సంస్కృతక విద్యాపీఠంలో సురవరం ప్రతాపరెడ్డి ఎం నర్సింగరావుల సహాయంతో చేరాడు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి ఇతనికి గురువు తర్వాత హైదరాబాద్లోని సీతారాం బాగ్ లో గల సంస్కృతిక కళాశాలలో డి ఓ ఎల్ బి ఓ ఎల్ వ్యాకరణం చదివాడు శతకోప రామానుజాచార్యులు ఖండవెల్లి నరసింహశాస్త్రి అమరవాది కృష్ణమాచార్యుల వద్ద మహా భాష్యంతం వ్యాకరణం చదువుకున్నాడు బి ఎల్ ఓ వ్యాకరణంలో పాసైన వెంటనే వివేకవర్ధిని కళాశాలలో తెలుగు పండితుడిగా చేరాడు క్రమంగా డీఏ తెలుగు పండిత శిక్షణ చేశాక ఎంఏ తెలుగు సంస్కృతం చేశాడు ఉద్యోగం ఆంధ్ర సారస్వత పరిషత్తులు లెక్చరర్ గా 1967లో పనిచేశాడు సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం తెలుగు రెండు బోధించాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో 1973లో ఉద్యోగంలో చేరడంతో ఆచార్య బిరుదురాజు రామరాజు సలహాతో తెలుగులో భాస్కర రామాయణం మీద పరిశోధన చేసి పీహెచ్డీ పట్టా పుచ్చుకున్నాడు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 17 సంవత్సరాలు బోధన పరిశోధల్ని నిర్వహించిన శ్రీహరి ద్రావిడ విశ్వవిద్యాలయానికి 2002లో ఉపాధ్యక్షుడిగా నియమితుడయ్యారు 2011లో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ విభాగానికి ఎడిటర్ ఇంచార్జిగా పని చేసినాడు మిత్రులు కుటుంబ సభ్యులు శిష్యులు సాహితీ ప్రియులు కలిసి ఏర్పాటు చేసి సంసుతాంధ్రలో విశేష కృషి చేసిన సాహితివేత్తలకు వారికి జీవన సాఫల్య పురస్కారాన్ని అందిస్తున్నారు వారిలో సకల రఘునాథ శర్మ నలిమేల భాస్కర్ బహు భాషా పండితుడు తెలంగాణ నిఘంటువు కూర్చారు మరణము 79 ఏళ్ల శ్రీహరి గుండెపోటుతో హైదరాబాదులోని మలకపేటలో 2023 ఏప్రిల్ 21 రోజున మరణించినాడు ఆయనకు భార్య అనంతలక్ష్మి కుమారులు రమేష్ శివకుమార్ పతాంజలి ఉన్నారు. ఈరోజు రవ్వ శ్రీహరి గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## శీలంనేని నాని గారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళి అర్పించిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల పట్టణం లో పార్టీ నాయకులు శీలంనేని నాని గారి మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.

మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13: మహాన్ న్యూస్ ప్రతినిధి**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్, మధురానగర్ కాలనీలలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల జలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు.




ప్రకృతికి హాని కలగకుండా సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే నేటి నుంచే పర్యావరణహిత పండుగలకు శ్రీకారం చుట్టాలని నందారం నరసింహ గౌడ్ సూచించారు. మట్టి వినాయకుల పంపిణీకి కాలనీవాసుల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నందారం సందీప్ గౌడ్, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# సీతారాం ఏచూరి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

సీతారాం ఏచూరి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి జననము 12 ఆగస్టు 1952 మరణము 12 సెప్టెంబర్ 2024 కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్ ప్రధాన కార్యదర్శి ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు కమ్యూనిస్టు యోధుడు భారత కమ్యూనిస్టు పార్టీ బ్యూరో మార్క్ లిస్ట్ పార్లమెంటుగా వర్గపు నాయకుడు విశాఖపట్నంలో జరిగిన సిపిఎం మహాసభలో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు సీనియర్ కామ్రేడ్ ఎస్ రామచంద్ర పిల్ల పోటీ నుంచి వైదొలగడంతో సీతారాం ఎన్నికైనట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ ప్రకటించినారు అంతకుముందు సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ కారత్ వరుసగా మూడుసార్లు 2010 నుండి 2015 వరకు పనిచేశాడు వ్యక్తిగత వివరాలు 12 ఆగస్టు 1952 రోజున చెన్నైలో జన్మించినాడు మరణము 12 సెప్టెంబర్ 20 24 లో మరణించినాడు వయసు 72 సంవత్సరములు మరణ స్థలం న్యూఢిల్లీ రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్ లిస్ట్ తల్లితండ్రులు ఏచూరి సర్వేశ్వర సోమయాజులు తండ్రి కల్పకం తల్లి సంతానం ఆశిష్ ఏచూరి మరణము 2021 విద్యాభ్యాసం అతని విద్యాభ్యాసమంతా ఢిల్లీలోని సాగింది ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించాడు సిబిఎస్ఈ పరీక్షలు జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినాడు సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బిఏ ఆనర్స్ ఆర్థిక శాస్త్రం జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థిక శాస్త్రంలో పట్టా పొందాడు డిగ్రీ పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణుడయ్యాడు 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యాడు ఫలితంగా జేఎన్యూలో పీహెచ్డీ లో చేరిన డాక్టర్ ఎట్ పూర్తి చేయలేకపోయాడు రాజకీయ జీవితం 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ఎఫ్ఐ లో సభ్యుడుగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది ఆ మరుసటి ఏడాది భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ సభ్యునిగా చేరారు అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లాడు దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్యు విద్యార్థి నాయకునిగా సీతారామయ్య చూరి మూడుసార్లు ఎన్నికయ్యాడు 1978లో అఖిలభారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగి సిపిఎం ప్రధాన కార్యదర్శిగా అయ్యాడు 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో 1988లో కేంద్ర కార్యవర్గంలో 1999లో పోలీసులు ఏచూరి కి చోటు దక్కింది 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావడంతో పాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందాడు సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడ్డుకోవడాన్ని ఏచూరి సమర్థిస్తాడు ప్రజాస్వామ్య బద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొన్నారు 2015 మార్చి మూడున బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉదయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించాడు దీనిపై జరిగిన ఓటింగ్ లో ఆయన సవరణ ప్రతిపాదన ఎక్కింది రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది అమెరికా విదేశాంగ విధానాన్ని ఏచూరి తీవ్రంగా వ్యతిరేకిస్తారు భారత గణతంత్ర వేడుకలకు పరాక్ ఒబామా ముఖ్యఅతిథిగా రావడానికి కూడా ఆయన వ్యతిరేకించాడు ఉభామ రాకను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వామపక్షాలని నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికాయే కారణమని ఏ చోరీ నిందిస్తాడు పశ్చిమాసియాలో అమెరికా సైనిక జోక్యం తీవ్రమైన అశాంతికి దారి తీసింది అని ఆరోపిస్తారు అమెరికా సైనిక జోక్యం వల్ల చాంద్రసవాదం పురుడు పోసుకుంటుందని ఇటీవల ఇస్లామిక్ స్టేట్స్ సృష్టిస్తున్న మారణకాండయే నిదర్శనం అంటారు యావత్ ప్రపంచమైన అమెరికా పెత్తనపు ధోరణికి పాల్పడుతోందని ఏచూరి ఆరోపిస్తారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంధన వనరులను దక్కించుకోవడానికి పెత్తనం కోసం అరుణ చూస్తుందని విమర్శిస్తారు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇంద్ర రవాణా వ్యాపారాన్ని నియంత్రించాలన్నదే అమెరికా లక్ష్యం అంటారు ఇది కారణములోనే పాలస్తీనా ప్రజలకు వారి




మాతృభూమిపై చట్టబద్ధమైన హక్కు దక్కకుండా సైన్యం జోక్యం చేసుకుంటుందని ఏచూరి ఆరోపించారు మరణము 72 ఏళ్ళ వయసులో సీతారామయ్య చూరి ఢిల్లీలోని ఏమ్స్ లో 2024 సెప్టెంబర్ 12న తృతీయ శ్వాస విడిచాడు ఆయన శ్వాస పోష ఇన్ఫెక్షన్ కారణంగా ఆగస్టు 19 ఇయర్స్ లో చేరాడు గత కొన్ని రోజుల నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తూ వస్తుంది వైద్యులు ఆయనకు వెంటిలేటర్ అమర్చి చికిత్స అందిస్తున్నారు అయినా పరిస్థితి విషమించడంతో ఆయన కన్నుమూశాడు ఈరోజు సీతారాం ఏచూరి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సంఘ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు అదనం. ఇవి కాకుండా సభ జరిగే రోజున ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రోజువారీ భత్యం రూ. 2,000, ప్రయాణ భత్యం, హైదరాబాద్‌లో ఉచిత బంగ్లా, కారు, ఇద్దరు పీఏల జీతాలను ప్రభుత్వమే భరిస్తుంది. సభకు హాజరు కాకపోయినా జీతం వస్తుంది కానీ డైలీ అలవెన్స్ మాత్రం సభకు వస్తేనే లభిస్తుంది. ఇలా అన్నీ కలిపితే కేవలం ఒక రోజుపాటు (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా లెక్కన) రాష్ట్ర శాసనసభ నిర్వహణకు దాదాపు రూ. కోటి నుంచి రూ.కోటిన్నర దాకా ఖర్చవుతుంది. గతంలో ఒక బ్రీఫింగ్ మీటింగ్‌కే రూ. 13.59 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతేడాది రాష్ట్ర అసెంబ్లీ 149 గంటలపాటు జరిగిందని పీఆర్ఎస్ నివేదిక చెబుతోంది.

## ఆ యాప్‌రం ఎక్కువే!

**వివాహేతర సంబంధాల యాప్**
**వినియోగంలో టాప్--5లో హైదరాబాద్**
**డేటా దుర్వినియోగం, సైబర్ నేరగాళ్ల**
**ముప్పు పొంచి ఉందంటున్న పోలీసులు**
**సమస్యలకు ఇలాంటి యాప్‌లు పరిష్కారం కాదంటున్న మానసిక వైద్య నిపుణులు**

**హైదరాబాద్:** వివాహేతర సంబంధాల యాప్‌ల వినియోగంలో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబుద్ ఉన్నట్లు తేలింది. డిస్క్రీషన్ డేటింగ్(రహస్య డేటింగ్) పేరిట వివాహేతర సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కెనడాకు చెందిన ఓ యాప్ అడ్డాగా మారింది. తాజాగా ఆ విదేశీ యాప్ సంస్థ ప్రకటించిన తాజా గణాంకాల ప్రకారం దేశంలో 5 లక్షల మందికిపైగా యాక్టివ్ యూజుర్లు ఉండగా.. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 1.10 లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. యూజర్ల సంఖ్య ఆధారంగా దేశంలోనే టాప్--5 నగరాల్లో భాగ్యనగరం ఉందని కంపెనీ పేర్కొంది. ఐటీ కారిడార్లు గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల నుంచే 60 శాతం ట్రాఫిక్ తమ యాప్‌నకు వస్తోందని వెల్లడించింది. మొత్తం యూజర్లలో 68 శాతం మంది 25 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వారు ఉంటున్నారట. కొన్ని నివేదికల ప్రకారం..ఈ యాప్ కొత్త సబ్‌స్క్రైబర్లలో భారత్ ప్రపంచంలోనే 3వ స్థానంలో ఉంది.

**యాప్ ఫీచర్లలో గోప్యత**

ఇండియా యూజర్ ట్రెండ్స్ అండ్ డేటా ప్రైవసీ నివేదిక ప్రకారం.. ఈ యాప్ అందించే రహస్య ఫీచర్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఫొటోలను బ్లర్ చేసుకొనే అవకాశం ఉండటం, క్రెడిట్ కార్డులతో చెల్లింపుల విధానం, బ్యాంక్ స్టేట్‌మెంట్లలో యాప్‌పేరు కనిపించకుండా బిల్లింగ్ చేయడం వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉండటం వల్ల ఇది ఇలాంటి కార్యకులాపాలకు పాల్పడేవారికి ఆకర్షణీయంగా మారుతోంది.

**పోలీసులు, సైబర్‌నిపుణుల హెచ్చరికలు**

డేటింగ్ యాప్‌ల కోసం వెంపర్లాడే వారిని సైబుర్‌నేరగాళ్లు బెదిరించి దోచుకొనే ప్రమాదం ఉందని సైబర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. సైబర్ క్రై మ్ గణాంకాల ప్రకారం డేటింగ్ యాప్‌లుకు సంబంధించిన ఫిర్యాదులు మూడేళ్లలో 40% పెరిగాయి. మరోవైపు డిజిటల్ గోప్యతకు 100% గ్యారంటీ ఉండదని, బ్లాక్‌మెయిల్, ఆర్థిక మోసాల ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ముధోల్ మండలం బ్రాహ్మన్ గావ్ గ్రామంలో నూతన ఏంఆర్పిఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు.

కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా,దండోరా కార్యకర్త..



**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక తేదీ 13-09-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి** కత్తి దశరథ్ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ముధోల్ మండలం బ్రాహ్మన్ గావ్ గ్రామంలో నూతన ఏంఆర్పిఎస్ గ్రామ కమిటీని నియమించడం జరిగింది. ఈ గ్రామ కమిటీ సమావేశానికి ముధోల్ మండల సభ సమన్వయకర్త దుడ్డు గంగాధర్ మాదిగ, ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా దండోరా కార్యకర్త కల్లెడ సాయి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్లెడ సాయి మాదిగ మాట్లాడుతూ.. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేసిన పోరాటాల వల్లనే ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, వృద్ధుల పెన్షన్, ఎస్సి /ఎస్టి అట్రాసిటీ చట్టం వంటి పథకాలు సాధ్యమయ్యాయని, అవి కేవలం మాదిగ జాతికే కాకుండా అన్ని కులాల పేదలకు ఉపయోగపడుతున్నాయని వివరించారు. ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ వల్ల కలిగే లాభాల గురించి, అన్నగారి 30 ఏళ్ల పోరాటం గురించి యువతకు సవివరంగా తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఏంఆర్పిఎస్ ఉద్యమాన్ని భావితరాల భవిష్యత్తు కోసం చదువుకున్న యువకులే ముందుకు నడిపించాలని, జాతి ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ జాతి బిడ్డల కోరిక మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బ్రాహ్మన్ గావ్ గ్రామ ఏంఆర్పిఎస్ నూతన కమిటీ: గ్రామ అధ్యక్షులు: దుడ్డు రాజు మాదిగ ఉపాధ్యక్షులు: 1. శ్రీకాంత్ మాదిగ, 2. రమేష్ మాదిగ, 3. కండేపల్లి లాలేష్ మాదిగ అధికార ప్రతినిధి: కండేపల్లి ముత్యం మాదిగ ప్రధాన కార్యదర్శులు: 1. తుంగేన గోపి మాదిగ, 2. రొడ్డ మోహన్ మాదిగ కోశాధికారి: రొడ్డ మోహన్ మాదిగ కార్యదర్శులు: కండేపల్లి శ్రవణ్ మాదిగ, వినోద్ మాదిగ, మైత్రి సాయన్న మాదిగ, ప్రశాంత్ మాదిగ సహాయ కార్యదర్శులు: రొడ్డ శివన్న మాదిగ, నిజం జీవన్ మాదిగ, నిజం భాస్కర్ మాదిగ, మెత్రి శ్రవణ్ మాదిగ, రొడ్డ గంగాధర్ మాదిగ కార్యవర్గ సభ్యులు: కండేపల్లి లక్ష్మణ్ మాదిగ అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు "జై మాదిగ - జై మందకృష్ణ మాదిగ" అంటూ నినాదాలు చేస్తూ అన్నగారికి పాదాభివందనం చేశారు.ఖం


## చెల్లాపూర్‌లో పోషణ పక్షం కార్యక్రమం

**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబరు 13:** పోషణ పక్షంలో భాగంగా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం,



ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించడం వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కనకరాజు, అంగన్వాడీ టీచర్ బాసిరెడ్డి పద్మ, ఆశా వర్కర్ నీరజ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహంతు అవైద్యనాథ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు మహంతు అవిధేనాథ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 28 మే 1921 మరణము 12 సెప్టెంబర్ 2014 ఒక భారతీయ రాజకీయ నాయకుడు మరియు గోరకపూర్ లోని ప్రముఖ హిందూ దేవాలయమైన గోరఖ్నాథ్ మఠానికి ప్రధాన పూజారి మహంతి ఆయన హిందూ మహాసభలో ఆ తర్వాత భారతీయ జనతా పార్టీలో సభ్యుడుగా ఉన్నారు మరియు గోరఖ్పూర్ నుండి నాలుగు సార్లు భారత పార్లమెంటుకు లోక్ సభకు ఎన్నికయ్యారు ఆయన రామజన్మభూమి ఉద్యమంలో కీలక పాత్ర పోషించినాడు ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్కు మార్గదర్శకుడిగా మరియు గురువుగా ప్రసిద్ధులు లోక్సభ పార్లమెంటు సభ్యులు డిసెంబర్ 1989 నుండి మార్చి 1998 వరకు మూడుసార్లు పదవీకాలం ఉత్తరప్రదేశ్ శాసనసభ సభ్యుడు మార్చి 62 నుండి ఫిబ్రవరి 8 వరకు ఐదుసార్లు పదవిలో ఉన్నారు వ్యక్తిగత వివరాలు పుట్టింది పురుపాల్ సింగ్ బెస్ట్ 18 మే 19 19 కంది గార్వాల్ జిల్లా యునైటెడ్ ప్రావెన్సీస్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం పౌరి గారు జిల్లా ఉత్తరఖాన్ మరణము 12 సెప్టెంబర్ 2014 వయసు 93 సంవత్సరంలో మరణ స్థలము గోరఖ్పూర్ ఉత్తర్ ప్రదేశ్ పార్టీ భారతీయ జనతా పార్టీ ఇతర రాజకీయ అనుబంధాలు హిందూ మహాసభ జనతా పార్టీ వృత్తి రాజకీయ నాయకుడు సన్యాసి మతపరమైన జీవితం మతం హిందూ మతం వర్గం శైవ మతం దేవాలయం గోరక్నాథ్ మఠం పాఠశాల యోగ వంశం గురు బోరక్నాథ్ వర్గం నాథ్ సంప్రదాయం పట్టాభిషేకం 1969 మతపరమైన వృత్తి ఉపాధ్యాయుడు మహంత్ దిగ్విజైన పోస్ట్ మహాన్త్ కార్యాలయంలో కాలం 1969 నుండి 2014 వరకు పూర్వగామి మహంతుజనాథ్ వారసుడు యోగి ఆదిత్యనాథ్ కెరీర్ మతపరమైన మహాంత్ దిగ్విజయనాథ్ తర్వాత వైద్యనాథ్ ఘోరక్ నాథ్ మఠానికి అధిపతిగా బాధ్యతలు చేపట్టారు 2014లో ఆయన మరణించిన తర్వాత ఆయన స్థానంలో యోగి ఆదిత్యనాథ్ అజయ్ మోహన్ బ్రిడ్జి నియమితులయ్యాడు రాజకీయం మణిరామ్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఐదుసార్లు, 1962, 1967, 1969, మధ్యంతర కాలంలో రాజీనామా చేశారు, 1974 మరియు 1977లో స్వతంత్ర అభ్యర్థిగా లేదా హిందూ మహాసభ లేదా జనతా పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు ఆయన 1970లో ఘోరపూర్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు కానీ ఇందిరా వేవ్ భారతదేశము చెప్పినప్పుడు 1971 సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయారు ఆయన 1989లో హిందూ మహాసభ అభ్యర్థిగా మళ్లీ గెలిచాడు ఆయన 1991 మరియు 1996లలో అదే స్థానం నుండి భారతీయ జనతా పార్టీ నామినిగా ఎంపిక అయ్యారు ఆ తర్వాత ఆయన ఎన్నికల రాజకీయాల నుండి విరమించుకున్నాడు మరియు ఆయన శిష్యుడు యోగి ఆదిత్యనాథ్ 1998 సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభకు ఎన్నికయ్యారు మత రాజకీయ మహంతి రామజన్మభూమి ఉద్యమ నాయకుడు 1984లో శ్రీరామ జన్మభూమి ముక్తియజ్ఞ సమితి ని రాముని జన్మస్థలాన్ని విముక్తి చేయడానికి త్యాగ కమిటీ స్థాపించిన అదే సంవత్సరం సెప్టెంబర్ లో రామ మందిరాన్ని విముక్తి చేసే లక్ష్యంతో ఆ సమితి బీహార్ లోని సీతా మరిది నుండి అయోధ్య వరకు హిందూ జాతీయ వాద విధానాలతో కూడిన మతపరమైన ఊరేగింపులు ప్రారంభించింది హిందూ పవిత్ర స్థలాలను విముక్తి చేస్తామని వాగ్దానం చేసి పార్టీలకు మాత్రమే ఓట్లు వేయాలని శ్రోతలను కోరుతూ అవైద్యనాథ్ ప్రసంగాలు ఇచ్చారు మరణము ఆయన 12 సెప్టెంబర్ 2014 రోజున గోరఖ్పూర్ లో మరణించినారు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహంత్ అవైద్యనాథ్ జి కన్నడ మరణం పట్ల విచారంగా ఉన్నానని మరియు సమాజాన్ని సేవ పట్ల ఆయనకున్న దేశభక్తి ఉత్సాహానికి దృఢమైన ప్రయత్నాలకు ఆయనను గుర్తుంచుకుంటారని అన్నారు హోం మంత్రి రాజీనాసింగ్ యూపీ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ వాచ్ పై కూడా ఆయన మరణం పై సంతాపం తెలిపారు ఈరోజు అవంతి వైద్యనాథ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## బోసి శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడి మహోత్సవంకు అన్నీ ఏర్పాట్లు పూర్తి



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం సెప్టెంబర్ 13** నిర్మల్ జిల్లా తానూరు మండలం బోసి గ్రామం లో శ్రీ వరసిద్ధి కర్ర వినాయక మహోత్సవంకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. బోసి గ్రామం లో గత 65 సంవత్సరాల నుండి కర్ర వినాయకుడు పూజలు అందుకుంటున్నాడు. తెలంగాణ నుండే కాకుండా చుట్టూ పక్కల మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రల నుండి భక్తులు అధికంగా దర్శనము కొరకు రావడం జరుగుతుంది.రేపు ప్రాతఃకాలం 04:00గం. మధ్యలో నుండి ఉదయం 8:00 గం.ల లోపు కర్ర వినాయకుడు కొలువుదిరడం జరుగుతుంది.బోసి గ్రామం లో ప్రతీ ఇంటిలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఉండడం ఇక్కడ విశేషం. మొక్కిన మొక్కులను తీర్చే శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడు సకల పూజలను అందుకోవడం జరుగుతుంది.ఇక్కడ 11 రోజులు పూజలు అందుకున్న వినాయకుడు నిమజ్జనం మాత్రం చేయరు.నవరాత్రులు పూజలు అందుకున్నాక వినాయకుణ్ణి ఆలయం లో భద్రపర్చడం జరుగుతుంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551